పొందూరులో ముమ్మరంగా జనసేన సభ్యత్వ నమోదు

విశాలాంధ్ర-పొందూరు: మండల కేంద్రం పొందూరు బస్టాండ్ ఆవరణలో ఆముదాలవలస ఇంచార్జ్ పేడాడ రామ్మోహన్ రావు ఆధ్వర్యంలో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం ముమ్మరంగా నిర్వహించారు. యువకులు రెట్టింపు ప్రోత్సాహంతో సభ్యత్వ నమోదు కోసం ఉత్సాహాన్ని చూపించారు. రాష్ట్ర అభివృద్ధి జనసేన పార్టీ అధినేత ప్రియతమ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ తోనే సాధ్యమని నియోజకవర్గ ఇన్చార్జ్ పేడాడ రామ్మోహన్ అన్నారు. గ్రామ గ్రామాల్లో ప్రజా సమస్యలపై జన సైనికులు దృష్టి సరించాలని జిల్లా జనసేన పార్టీ జనరల్ సెక్రటరీ కొంచాడ చిన్నం నాయుడు కోరారు. పవన్ పిలిపే ధ్యేయంగా నేటి యువతరం పనిచేసినట్లు అయితే రాష్ట్రంలో జనసేన అధికారంలోకి వచ్చే విధిగా నేటి నుండే కృషి చేయాలని చిన్నం నాయుడు కోరారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎలకల రమణ, మండల ప్రధాన కార్యదర్శి బెల్లాన శివకుమార్, మండల కార్యదర్శి జరజాపూర్ గణేష్ తదితర్లు పాల్గొన్నారు.

ఘనంగా 'బలగ' జన్మదిన వేడుకలు

ప్రవీణ్‌కుమార్‌కు పూలమాల వేసిన జనసేన కార్యకర్తలు

విశాలాంధ్ర-నరసన్నపేట: నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జ్, బలగ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గంలో నరసన్నపేట, పోలాకి, జలుమూరు, సారవకోట మండలాలకు చెందిన జనసేన కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో పార్టీ కార్యాలయానికి వచ్చి, పట్టణంలోని పల్లిపేట జంక్షన్ నుండి శ్రీ పైడితల్లి అమ్మవారి ఆలయం వరకూ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో కేక్‌ను ప్రవీణ్‌కుమార్‌తో కట్ చేయించారు. ఈ సందర్భంగా ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని జనసేన పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరై, నాతో కేక్ కటింగ్ చేయించిన జనసేన కుటుంబసభ్యులకు, అలాగే నాకు శుభాకాంక్షలు ఫోన్‌లో తెలిపిన ప్రతీ ఒక్కరికీ, హృదయపూర్వక ధన్యవాదాలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

కొత్తూరు సీఐ గా చింతాడ

విశాలాంధ్ర-కొత్తూరు: కొత్తూరు సర్కిల్ సీఐ గా చింతాడ ప్రసాద్ రావు ను డీఐజీ నియమించారు అంతకముందు ఇక్కడ పనిచేసిన సీఐ వేణుగోపాల్ రావు బదిలీ పై వెళ్లారు రెండేళ్ల పైగా సీఐ గా వేణుగోపాల్ రావు కొత్తూరు లో పనిచేశారు.

మంత్రి అచ్చెన్న ను కలిసిన హైకోర్టు పిపి మెండ

విశాలాంధ్ర-సంతబొమ్మాలి: ఈ మండలం తుంగం పంచాయతీకి చెందిన మెండ లక్ష్మీనారాయణకు నూతనంగా రాష్ట్ర హైకోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియామకం జరగడంతో, రాష్ట్ర వ్యవసాయ, పాడి పరిశ్రమ మార్కెటింగ్ మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చం నాయుడు ను ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు రాష్ట్ర హైకోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ మండల లక్ష్మీనారాయణకు సన్మానం చేశారు.

ఏబీవీపీ ఆధ్వర్యంలో రక్తం అందజేత

విశాలాంధ్ర-టెక్కలి: జిల్లా ఆసుపత్రిలో 19 సంవత్సరాల వ్యక్తికి అత్యవసరంగా రక్తం అవసరమని టెక్కలి ఏబీవీపీ కార్యకర్తలకు ఆ పేషెంట్ యొక్క తల్లిదండ్రులు తెలియజేయగా వెంటనే ఏబీవీపీ స్టేట్ ఎగ్జిక్యూట్ నెంబర్ కొన్ని మురళి ఆధ్వర్యంలో ఆదివారం ఆ పేషెంట్ కి అవసరమైన రక్తాన్ని అందజేశారు .ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ ఎవరికైనా ఏ సమయంలో అయినా బ్లడ్ అవసరమైతే అందించే ప్రయత్నం చేస్తామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం ఎస్సి కన్వీనర్ మదన్, టెక్కలి కన్వీనర్ విశ్వనాథ్, పాతపట్నం కన్వీనర్ అరవింద్ మిగతా ఏబీవీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

వ్యవసాయ భూములకు పుష్కలంగా లిఫ్ట్ సాగునీరు



విశాలాంధ్ర-జలుమూరు: ప్రస్తుత తరుణంలో వ్యవసాయానికి వర్షాలు అనుకూలంగా లేనందున జలుమూరు మండలం చల్లవానిపేట లింగాలవలస జలుమూరు ప్రాంతాల్లో వందలాది ఎకరాలకు ఎత్తిపోతల పథకం ద్వారా పుష్కలంగా సాగునీరు అందుతుంది సాగునీరు అందేందుకు లిఫ్ట్ పరిసర ప్రాంతాల్లో కాలువలు పరిశుభ్రం చేసి చివర భూములకు సాగుకు సరిపడే విధంగా సాగునీరు అందిస్తున్నారు రైతులు సహకారం పాలకుల కృషి నీటి సరఫరాకు కారణమని రైతులు స్పష్టంచేశారు లింగాలవలస లిఫ్ట్ సెకండ్ చిన్నచిన్న మరమ్మతులు ఉన్నా దాన్ని అధిగమించి తాత్కాలిక మరమ్మతులు చేపట్టి సాగునీరు అందేలా కమిటీ సభ్యులు కృషి చేస్తున్నారు.

సోంపేట రైల్వేస్టేషన్ అభివృద్ధికి సహకరించండి

ఎంపీ రామ్మోహన్ నాయుడుకు విన్నపం

విశాలాంధ్ర-సోంపేట: అనేక సమస్యలు తిష్ట వేసిన సోంపేట రైల్వేస్టేషన్‌ను త్వరితగతిన అభివృద్ధి చేయాలని కోరుతూ సోంపేట రైల్వే ట్రావెలర్స్ అసోసియేషన్ తరపున కంచిలి మండలానికి చెందిన టీడీపీ యువనేత మాదిన ప్రదీప్ కేంద్ర పౌరవిమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుకు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. కవిటి, కంచిలి, సోంపేట మండలాలకు చెందిన వందలాది మంది ప్రయాణీకులు నిత్యం రాకపోకలు సాగించే సోంపేట రైల్వేస్టేషన్‌లో ప్లాట్‌ఫారం పైన ఇప్పటికీ డిస్‌ప్లే బోర్డులు లేకపోవడం ప్రయాణీకులకు తీవ్ర సమస్యగా మారిందని పేర్కొన్నారు. వెంటనే డిస్‌ప్లే బోర్డులు ఏర్పాటు చేసేలా కృషి చేయాలని కోరారు. అలాగే రైల్వేస్టేషన్‌లో ఇతర మౌలిక సదుపాయాలను పెంపొందించాలని కోరారు.

కాలుష్య నివారణకు పచ్చదనం పెంపొందించాలి

ఎమ్మెల్యే రవికుమార్

విశాలాంధ్ర-ఆమదాలవలస: భూమి పై ఉన్న కాలుష్య నివారణకు వాతావరణ సమతుల్యతకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని స్థానిక ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. మెట్టక్కివలస శ్రీ సత్య సాయి సేవ సమితి ఆధ్వర్యం లో అర్బన్ హెల్త్ సెంటర్ ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ వృక్ష సంపద ఏడు శాతం తగ్గిందని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టి పర్యావరణాన్ని కాపాడేందుకు ముందుకు రా వాలన్నారు. సత్య సేవ సమితి వారు ఆసుపత్రి ఆవరణ లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని దత్తత తీసుకోవడం అభినందనీయ మన్నారు. ఆమదాలవలస లో చెరువు లు ఉన్నాయని సత్య సాయి సేవా సంస్థలు ముందుకు వచ్చినట్లయితే చెరువు గట్లపై మొక్కలు నాటేందుకు అనుమ తులు ఇస్తామని చెప్పారు. గడ చిన ఐదేళ్ల కాలంలో వృక్ష సంపద తరిగిపోయిందని ప్రతి ఏటా ఉపా ధి హామీ శాఖ ఆధ్వర్యంలో మొ క్కలు నాటినట్టు గత ప్రభుత్వం చెప్పినప్పటికీ రెండు శాతం మొ క్కలే కనిపిస్తున్నాయని అన్నారు. ఆమదాలవలస జోనల్ కన్వీనర్ ఎం. జనార్దన రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సూర రామచంద్ర రావు మాట్లాడుతూ సాయి సంస్థలు జిల్లా లో చేపట్టిన 4 ప్రధాన అంశాలు ప్రస్తావించారు. కార్యక్రమం లో జిల్లా వైద్య అధికారిని డా. వెంకట లక్ష్మీ, స్థానిక వైద్యులు డా. కిరణ్, జిల్లా ప్రేమ తరు ఇన్చార్జి మౌళి, కన్వీనర్ అవధానులు, రాష్ట్ర విద్యా జ్యోతి ఇన్చార్జి ఎస్. వి. గురు ప్రసాద్, జిల్లా మెడికల్ ఇన్చార్జి డా.తాతయ్య లు, జిల్లా గ్రామ సేవ ఇన్చార్జి ఎం. రవీంద్ర బాబు, కె. ప్రహ్లాద రావు, కృష్ణా రావు మాస్టర్, మల్లేశ్వర రావు, కొండ బాబు, మొదలవలస రమేష్, బోయిన నరసింహ మూర్తి, రమణ మూర్తి, సూర్యా రావు సాయి కృష్ణ విద్యావిభాగపు మహిళా సమన్వయకర్త ఆకెళ్ళ రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల కోసం పనిచేయాలి

పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు కోసం ఇప్పటి నుంచే టిడిపి నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని పలాస ఎంఎల్ఏ గౌతు శిరీష అన్నారు.ఆదివారం డోకులపాడు మాజీ సర్పంచ్ అంబటి రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సత్కారం కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన నలభై వేల మెజారిటీ నాకు పెద్ద సన్మానం అని ఆమె అన్నారు.సన్మానాలు, సత్కారాలు ఏర్పాటు చేయవద్దని, ప్రభుత్వం చేస్తున్న పనులు ప్రజలు వద్దకు తీసుకెళ్లాలని ఆమె సూచించారు.కక్ష ధోరణి పాల్పడకుండా అర్హులైన వారికి తప్పని సరిగా సంక్షేమ పథకాల అందించాలని అన్నారు.తప్పుడు ధృవ పత్రాలతో పింఛన్లు పొందుతున్న వారిని విడిచి పెట్టమని అన్నారు.అన్నా కాంటీన్లను త్వరలో ప్రారంభిస్తామని ఆమె తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలు వెళ్ళే నాటికి ప్రతీ గ్రామంలో అభివృద్ధి పనులు జరిగేలా నాయకులు చర్యలు తీసుకోవాలని అన్నారు. పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికల్లో టిడిపి నాయకులు దృష్టి పెట్టాలని ఆమె సూచించారు. సహార, అగ్రి గోల్డ్ బాధితుల సమస్య అసెంబ్లీలో చర్చకు తీసుకొచ్చి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు . ఈ సందర్భంగా గ్రామస్తులు గ్రామ అభివృద్ధికి సహకరించాలని ఎంఎల్ఏ ను కోరారు. తీర ప్రాంత రహదారుల అభివృద్ధి పంచాయితీ పరిధిలోగల గ్రామాలకు రహదారి నిర్మాణాలు చేయాలని గ్రామ పెద్దలు ఎంఎల్ఏ దృష్టికి తీసుకెళ్లారు.ఈ కార్యక్రమంలో జనసేన గ్రామ అధ్యక్షుడు ల%శీ%డ గిరిబాబు,మండల టిడిపి అధ్యక్షుడు నూరడ మోహనరావు,మండల టిడిపి నాయకులు పుచ్చ ఈశ్వర రావు, అరసవల్లి ఉమా మహేశ్వర రావు నెయ్యిల సూర్యనారాయణ, జైరాం చౌదరీ, కర్నీ రమణ,మద్దు రమేష్, యుగంధర్, తిమ్మల దుష్యంత్ , కాస పాపారావు, గుళ్ళ చిన్నారావు గ్రామస్తులు పాల్గొన్నారు.

వైభవంగా 'శ్రీ చౌడేశ్వరి దేవి' జయంతోత్సవం

అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే రమణమూర్తి

విశాలాంధ్ర-నరసన్నపేట: స్థానిక పెద్దపేట వీధిలో శ్రీ ఉమా సహిత సోమేశ్వర స్వామివారి ఆలయ ప్రాంగణంలో శ్రీ చౌడేశ్వరీ దేవి అమ్మవారి జయంతోత్సవం ఆదివారం ఆలయ నిర్వాహకులు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేకువజాము నుండి అమ్మవారికి సుగంధ ద్రవ్యములతో అభిషేకములు, విశేష పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారిని నియోజకవర్గ ఎమ్మెల్యే బగ్గు రమనమూర్తి దర్శించుకొని, అమ్మవారి తీర్థ,ప్రసాదాలు స్వీకరించారు. అలాగే ఆలయ ప్రాంగణంలో మహిళలు కుంకుమ పూజలు చేశారు. మధ్యాహ్నం అమ్మవారి అన్న ప్రసాద వితరణ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో జరిపారు. సాయంత్రం పలు భజన సంఘాల వారు హాజరై, అమ్మవారి పాటలు భజనలు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి ప్రతినిధులు, జామి వెంకటరావు, కింజరాపు రామారావు, పుచ్చల కల్పన తదితరులు పాల్గొన్నారు.

పట్టపగలే రోడ్లపై అధిక లోడ్లతో వాహనాలు

విశాలాంధ్ర-జలుమూరు: రహదారులపై పట్టపగలు అధిక లోడ్లు ప్రయాణం చేయరాదని అనేక నిబంధనలు ఉన్నప్పటికీ ట్రాఫిక్ అంతరాయం కలిగే విధంగా పట్టపగలే అధిక లోడ్లు ప్రయాణం సాగించడం పలువురు ప్రయాణికులు ఆందోళన చేస్తున్నారు కొన్ని ముఖ్య రోడ్లు వద్ద రోడ్లు చిన్నవిగా ఉన్నందున అలాంటి ప్రాంతాల్లో ఆ వాహనాలు ప్రయాణం సాగిస్తున్నందున అనేక ఇబ్బందులు పడుతున్నామని పలువురు ప్రయాణికులు ఆందోళన చెందారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు పరిశీలించి పట్టపగలు భారీ వాహనాల రాకపోకలకు నియంత్రించాలని వాహనదారులు కోరారు.

పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వం కృషి చేయాలి

ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో 'సైన్స్ ల్యాబ్' ఏర్పాటు చేయాలి

ఏపి 'జీవశాస్త్ర' ఉపాధ్యాయ ఫోరం విజ్ఞప్తి

ఫోరంలో పాల్గొన్న జీవశాస్త్ర ఉపాధ్యాయులు

విశాలాంధ్ర-నరసన్నపేట: పర్యావరణ పరిరక్షణకై ప్రభుత్వం కృషి చేయాలని, దీనిలో భాగంగా రాష్ట్రంలో వున్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో సైన్స్ ల్యాబ్‌లు ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ జీవశాస్త్ర ఉపాధ్యాయ ఫోరం జిల్లా అధ్యక్షులు, పుట్టా ఉదయ్‌కుమార్ అన్నారు. ఆదివారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏ.పి జీవశాస్త్ర ఉపాధ్యాయ ఫోరం ప్రాంతీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవశాస్త్ర ఉపాధ్యాయులకు ఓరియంటేషన్‌కు జిల్లా విద్యాశాఖ అధికారి చర్యలు చేపట్టాలని కోరారు. అనంతరం ఏ.పి.బి.ఎస్.టి.ఎఫ్ రాష్ట్ర నాయకులు, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి, గొంటి గిరిధర్ మాట్లాడుతూ జీవశాస్త్ర పాఠ్య పుస్తకాలను మరింత విస్తృత సమాచారంతో రూపొందించాల్సిన అవసరం ఎంతైనా వుందని తెలిపారు. విధ్యార్థుల్లో శాస్త్రీయ ధృక్పధాన్ని, ఆలోచనను పెంచేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని, అలాగే పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటించాలని కోరారు. అలాగే జిల్లా ప్రధాన కార్యదర్శి, పూజారి గోవిందరావు మాట్లాడుతూ స్కూల్ కాంప్లెక్స్ స్థాయిలో జీవశాస్త్ర ఉపాధ్యాయ ఫోరంను విస్తృత పరచాలని, జిల్లాలో ఉండే జీవశాస్త్ర ఉపాధ్యాయులు టెక్నాలజీని వినియోగించుకొని బోధన చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫోరం జిల్లా కోశాధికారి, వి.త్రివిక్రమ్, జీవశాస్త్ర ఉపాధ్యాయ ఫోరం నాయకులు, టి.లోకేశ్వర్, నరసన్నపేట, పోలాకి, జలుమూరు జీవశాస్త్ర ఉపాధ్యాయులు, దంత లక్ష్మణరావు, వాన సింహాచలం, పరపతి వసంతరావు, బి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ హాస్టళ్ల స్థితిగతులపై రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక

రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు సీతారాం

విశాలాంధ్ర-శ్రీకాకుళం: రాష్ట్రంలోని వివిధ సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వానికి, ఆయా శాఖల ఉన్నతాధికారులకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ కేసలి అప్పారావు సారధ్యంలో వివిధ నివేదికలు అందజేయనున్నట్లు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం అన్నారు. ఆదివారం, పట్టణంలోని బలగలో ఉన్న గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల మరియు బి.సి.సంక్షేమ హాస్టళ్లను సీతారాం ఆకస్మికంగా పరిశీలించి విద్యార్థులతో భేటీ అయ్యారు. అక్కడి విద్యార్థులకు అమలు జరుగుతున్న మెనూపై ఆరా తీశారు. కోడి గుడ్లు బరువు, నాణ్యతపై అడిగి తెలుసుకున్నారు. హాస్టళ్లలో సిబ్బంది నిర్విరామంగా ఉంటున్నారా, బయట ప్రాంతాల నుండి విధులు నిర్వహిస్తున్నారా, పారిశుధ్య సమస్యలు ఏ ఏ రూపాల్లో తాండవిస్తున్నాయి, మెయింటినెన్స్, చార్జీలు విడుదలయ్యాయా, మాదక ద్రవ్యాల నిర్మూలనకు, మానసిక పరిపక్వతకు ఉపయుక్తంగా ఉండే అవగాహనా కార్యక్రమాలు నిర్వహించారా, డార్మిటరీల్లో ఇబ్బందులపై ఆరా తీశారు. అనంతరం మరుగుదొడ్లు,మంచినీటి సదుపాయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సీతారాం మాట్లాడుతూ తమ కమిషన్ సారధ్యాన గ్రామ, మండల, పట్టణ ప్రాంతాల్లోని అన్ని ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులు ఎదుర్కొంటున్న తాత్కాలిక, దీర్ఘకాలిక సమస్యలపై పూర్తి సమాచారాన్ని సేకరించే పనిలో ఉన్నామని అన్నారు,గిరిజన సంక్షేమ, సాంఘిక సంక్షేమ, ఎస్సి సంక్షేమ, మహాత్మా జ్యోతిరావు పూలే,డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకులాలు, మోడల్ స్కూళ్ళు, కె.జి.బి.విలు, ఇతర సంక్షేమ హాస్టళ్లను సందర్శించి వాటిని పరిష్కరించేందుకు ఆయా శాఖల ఉన్నతాధికారులకు వివిధ నివేదికలు, సూచనలు, ఆదేశాలు జారీచేసేందుకు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో అడుగులు వేస్తున్నామని అన్నారు. అంతిమంగా బాలల హక్కుల పరిరక్షణ ధ్యేయంగా తమ కమిషన్ కర్తవ్య నిర్వహణలో ఉందని సీతారాం అన్నారు. అనంతరం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖాధికారి అనురాధ, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ సహాయ అధికారి ఆర్.కృష్ణవేణిలు మాట్లాడుతూ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యుల ఆదేశాలు, సూచనలు, సలహాలను అనుసరించి రాష్ట్ర,జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కార దిశగా కృషిచేస్తామని అన్నారు. ఈ పర్యటనలో గిరిజన సంక్షేమ అధికారి ఎం. శ్రీనివాసరావు, జిల్లా బాలల సంరక్షణ అధికారి వెంకట రమణ, వివిధ శాఖల అధికారులు జనార్ధన్, కృష్ణ మూర్తి, సీఆర్పీఎఫ్ ప్రధాన కార్యదర్శి, మొదలవలస వాసుదేవ కుమార్, కార్యదర్శి సింగూరు ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

విశాలాంధ్ర-పలాస: పలాస మండలం రెంటికోట పిహెచ్ సి సమీపంలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో రెంటికోట గ్రామానికి చెందిన దుదిష్టి మంత్ర (36) మృతి చెందాడు. స్థానికులు కథనం మేరకు పలాస మండలం రెంటికోట గ్రామానికి చెందిన దుదిష్టి మంత్ర గ్రామానికి సమీపం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, శివాలయం వెనుక భాగంలో ఉన్న వ్యవసాయ పనులు ముగించుకుని తిరిగి ఇంటికి వస్తున్న తరుణంలో గొప్పిలి నుంచి పలాస వైపు ఇద్దరు యువకులు ద్విచక్ర వాహనంపై అతి వేగంతో వచ్చి బలంగా ఢీ కొట్టారు. దీంతో దుదిష్టి మంత్రకు తీవ్ర గాయాలు కావడంతో హుటాహుటిన పలాస ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే దూదిష్టి మంత్ర మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ద్విచక్ర వాహనంతో ఢీ కొట్టిన యువకులులో ఒకరికి గాయాలైనట్లు తెలుస్తోంది. ఇద్దరు యువకులు అక్కడ నుంచి పరారయ్యారు. మృతుడుకు భార్య దమయంతి ఇద్దరు ఆడ పిల్లలు, మగ పిల్లవాడు ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కాశీబుగ్గ పోలీసులు తెలిపారు.

గొర్లె కుటుంబాన్ని దువ్వాడ పరామర్శ

విశాలాంధ్ర-పలాస: పలాస మండలం రాజపురం కు చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొర్లే వేణు గోపాల్ మాతృమూర్తి గొర్లె పద్మావతి ఇటీవల అనారోగ్యం కారణంగా మృతి చెందారు. ఈ సమాచారం తెలుసుకున్న పిఏసిఎస్ మాజీ అధ్యక్షులు, న్యాయ వాది దువ్వాడ శ్రీధర్ ఆదివారం గ్రామానికి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఈయన వెంట కూన హేమచలం, టీ శ్రీనివాస్, దువ్వాడ కామేశ్వరరావు చౌదరి,రవీంద్ర, పినకాన తిరుమల రావు, కిల్లి భానుమూర్తి, లకినాన విశ్వనాథం, బాల గారు, కాళీ మాస్టర్, కంచరాన జగన్,శషిభూషన్ మాస్టర్ తదితరులు ఉన్నారు.

మొక్కలు పెంచుదాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం...

విశాలాంధ్ర-పలాస: మొక్కలను పెంచి పర్యావరణాన్ని రక్షిద్దామని లైన్స్ క్లబ్ మొదటి వైస్ గవర్నర్ సూర ప్రకాష్ అన్నారు. ఆదివారం పలాస కాశీబుగ్గ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్స్ జిల్లా గవర్నర్ వి ఎస్ ఎన్ ప్రసాద్ ఇచ్చిన పిలుపు మేరకు సూర్యోదయం నుండి సూర్యాస్తమయం కార్యక్రమం భాగంగా వజ్రపుకొత్తూరు మండలం బెండి ప్రాధమిక పాఠశాల ప్రాంగణంలో లక్ష మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభించారు. లయన్ డోకి రామారావు ఆర్థిక సహాయంతో పాఠశాలలో మధ్యాహ్న వంట పాక షెడ్ పై రేకులతో నిర్మాణం చేసిన ఓపెన్ పాఠశాలకు అప్పగించారు. విద్యార్థులకు నోటుబుక్స్, పెన్నులు, పెన్సిల్స్, పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో రీజియన్ చైర్పర్సన్ వూన రంగనాథ్, పలాస కాశీబుగ్గ క్లబ్ ప్రెసిడెంట్ హెచ్. వై దొర, సెక్రటరీ తమ్మినాన మాధవరావు, కోశాధికారి నెమలిపురి అప్పారావు, వి. వెంకటరావు,డా. టీ. కృష్ణ మూర్తి, పీవీసతీష్ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

కొత్తూరులో మెగా రక్తదాన శిబిరం

104 యూనిట్లు సేకరణ

విశాలాంధ్ర-కొత్తూరు: కొత్తూరు మండల కేంద్రం. కొత్తూరులో స్థానిక గోగుల రామారావు నాయుడు కాంప్లెక్స్ ఆవరణలో. ఆదివారం స్థానిక భగత్ సింగ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు.. స్నేహితుడు దివంగత సారిపిల్లి హరికృష్ణ జ్ఞాపకార్థం స్నేహితుల దినం సందర్భంగా జెమ్స్ హాస్పటిల్ వారి సౌజన్యంతో మెగారక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ మెగా రక్తదాన శిబిరాన్ని విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ఎద్దు గోపాల్ దాసునాయుడు చేతుల మీదగా ప్రారంభించారు. ఈ మెగా రక్తదాన శిబిరంలో 104 మంది యువకులు రక్తదానం చేశారు. 104 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. రక్తదానం చేసిన దాతలకు పల్లు, ఫ్రూట్ జ్యూస్ లు ఇవ్వటమే కాకుండా రక్తదాన శిబిరాన్ని నిర్వహించిన వారికోసం బోజనాలు కూడా ఏర్పాటు చేశారు.

మిలీనియం మిత్రుల ఔదార్యం...

విశాలాంధ్ర-మందస: మన బడి మన బాధ్యతలో భాగంగా చదువుకున్న బడికి ఆదివారం లక్ష ఎనిమిది వేల ఐదు వందల విరాళం అందజేసి తమ ఔదిర్యాన్ని చాటుకున్నారు పూర్వ విద్యార్థులు. వందేళ్ల చరిత్ర కలిగిన మందస శ్రీరాజా శ్రీనివాస మెమోరియల్ ఉన్నత పాఠశాల అభివృద్ధి కోసం 1999- 2000లో 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు మిలీనియం మిత్రులు అనే ఒక సంఘంగా ఏర్పడి ఇప్పటికే పలు సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పనిచేస్తున్నారు. ఇందులో భాగంగా చదువుకున్న బడి శిథిలావస్థకు చేరిన తరుణంలో వందేళ్లలో ఇక్కడ చదువుకుని ఉన్నత స్థానాల్లో ఉన్న వేలాది మంది పూర్వ విద్యార్థులు మన బడి మన బాధ్యత అనే ఒక కార్యక్రమంలో అందరిని ఒకేచోటుకు తెచ్చారు. అందుకు మేము కూడా ఉన్నామంటూ మిలీనియం మిత్రులు ముందుకు వచ్చి పూర్వ విద్యార్థులు సంఘం సమక్షంలో లక్ష ఎనిమిది వేల ఐదు వందల విరాళం అందించారు.

మహిళలే ఉపాధికి మహారాణులు....

విశాలాంధ్ర-పొందూరు: నేటి మహిళలే ఉపాధి పొందెందుకు మహారాణులై నిలుస్తున్నారు. మండల కేంద్రం పొందూరు మహారాజా మార్కెట్లో చిరు వ్యాపారాలతో చిరంజీవులై నిలుస్తున్న వారు అధిక సంఖ్యలో కనిపిస్తున్నారు. ఫిష్ మార్కెట్ నుండి కాయగూరల వ్యాపారం వరకు మహిళలు వ్యాపారంతో ఉపాధి కల్పన పొందుతున్న వారు సంఖ్య అధికమని చెప్పవచ్చు, ఎవరో వస్తారని, ఏదో పని చెపుతారని, కూలి కోసం కోటి ఆశలతో ఎదురుచూడడం కన్నా, పొట్టకూటి కోసం కష్టపడి కూలి సంపాదన కోసం బుట్టలు అల్లికలు, గాజులు షాపులు, బట్టల షాపులు, కిల్లి బడ్డీల నుండి కొబ్బర బొండాలు అమ్మకాలు సైతం చేస్తున్న మహిళలు కుటుంబ జీవనంతో పాటు తమ పిల్లలను చక్కగా చదివించు కోవాలన్నా కుతూహల ఆచరణ సాధనకు తీవ్ర కృషి చేస్తున్నారు. ఇటువంటి చిరు వ్యాపారులకు ప్రభుత్వం గుర్తించి అవసరమైన లోన్ సౌకర్యం కల్పిస్తే వారి జీవన భృతికి ప్రోత్సాహవించిన వారవుతారని చిరు వ్యాపారులు ఆశిస్తున్నారు.

ఇది ప్రజా విజయం

పెవిలియన్ వాల్తేర్ క్లబ్ అభినందన సభలో ఎమ్మెల్యే గొండు శంకర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్: తన గెలుపును కోరుకున్న ప్రజలందరిదీ ఈ విజయం అని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. విశాఖపట్నంలోని పెవిలియన్ వాల్తేర్ క్లబ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేల అభినందన కార్యక్రమంలో ఆదివారం ఎమ్మెల్యే గొండు శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 సార్వత్రిక ఎన్నికల్లో తనను అడుగడుగునా ప్రోత్సహించిన ప్రజలకు తాను ఎప్పటికీ రుణపడి ఉంటానని తెలిపారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి తన కుటుంబం ఆ పార్టీ వెంటే ఉంటూ సేవలందిస్తుందని తెలిపారు. పార్టీ నిర్ణయానికి కట్టుబడి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ 40 సంవత్సరాలుగా పార్టీ బలోపేతానికి తన కుటుంబ సభ్యులు నిరంతరం శ్రమిస్తూనే ఉన్నారని తెలిపారు. తన కుటుంబం అందిస్తున్న సేవలను గుర్తించి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లు తనకు టికెట్ కేటాయించారని తెలిపారు. అయితే తనకు వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చం నాయుడు, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడులు రాజకీయాల్లో ఎంతగానో ప్రోత్సహించారని తెలిపారు. సర్పంచ్ స్థాయిలో ఉన్నప్పటికీ వారి హక్కులు, విధులు, నిధులు సాధన కోసం నిరంతరం పోరాటం సాగించానన్నారు. తెలుగుదేశం పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీ అధిష్టానం అప్పగించిన కార్యక్రమాలను చిత్తశుద్ధితో నిర్వహించానని చెప్పారు. ప్రజాసేవచేయాలనే సంకల్పంతోనే శ్రీకాకుళం నియోజకవర్గంలో అన్న క్యాంటీన్ తో పాటు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ వచ్చానని పేర్కొన్నారు. అలాగే వైసిపి చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతరం దృఢ సంకల్పంతో పోరాటం చేస్తూ ముందుకు సాగానన్నారు. పార్టీ పట్ల తనకున్న అంకిత భావాన్ని గుర్తించిన టిడిపి అధిష్టానం టికెట్ అందజేసి తనను ప్రాధాన్యత ఇచ్చిందని చెప్పారు. నిస్వార్థంగా చేస్తున్న ప్రజాసేవను గుర్తించిన ప్రజలు తనకు పట్టం కట్టి 52వేల పైచిలుకు మెజార్టీతో అఖండ విజయాన్ని అందించారని ఆనందం వ్యక్తం చేశారు. ప్రజలు అందించిన విజయాన్ని, వారు తనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయనని శ్రీకాకుళం నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే అత్యున్నత మౌలిక సౌకర్యాలు కలిగిన నియోజకవర్గంగా తీర్చిదిద్దడానికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్. ఈశ్వరరావు, పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు, విజయనగరం ఎమ్మెల్యే అతిథి గజపతిరాజు, యలమంచిలి ఎమ్మెల్యే సుందరాపు విజయకుమార్, టిడిపి నాయకులు చౌదరి బాబ్జి, క్లబ్ ప్రతినిధులు పీకే రాజు, టిఎస్ఎన్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రదేశాల్లో పోలీసుల తనిఖీలు

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : పట్టణంతో పాటు పొలిమేరల్లోని పలు బహిరంగ ప్రదేశాల్లో ఆదివారం సాయంత్రం పట్టణ పోలీసులు సోదాలు నిర్వహించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, జూదం వంటివి నేరమని అన్నారు. ఏ.ఎస్.పేటకు వెళ్ళే మార్గంలోని పలు లే అవుట్ల వద్ద సాయంత్రం అయ్యే సరికి మందుబాబుల అడ్డాలుగా మారుతుండటంతో, శాంతిబద్రతల పర్యవేక్షణలో భాగంగా తనిఖీలు నిర్వహించి, కౌన్సిలింగ్ ఇవ్వడమే కాక కేసులు నమోదు చేసినట్లు పట్టణ ఎస్సై సత్యన్నారాయణ తెలిపారు.

విశాలాంధ్ర
పేజి : 2
శ్రీకాకుళం
సోమవారం 5, ఆగస్టు 2024

వ్యక్తిగత శుభ్రత పాటించాలి

విశాలాంధ్ర - వజ్రపుకొత్తూరు : ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రత పాటించాలని పంచాయితీ కార్యదర్శి యాదవ రాజు అన్నారు. ఆదివారం మండలం డోకులపాడు గ్రామ పంచ యతీలో సర్పంచ్ వడ్డి సరిత కరుణాకర్ ఆధ్వర్యంలో రోడ్ల ఇరు వైపులు మరియు వాటర్ ట్యాంక్, అమ్మ వారి దేవా లయం వద్ద పేరుకుపోయిన చెత్తను జేసీబీ సహాయంతో తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు ఇళ్లలో చెత్తను బయట పారేయకుండా, చెత్త సేకరించడానికి ఇంటి వద్దకే వస్తున్న గ్రీన్ అంబాసిడర్ కు ప్రజలందరూ సహకరించాలని కోరారు. గ్రామం శుభ్రంగా ఉంచాలని తద్వారా సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఢిల్లేశ్వర్రావు వార్డ్ మెంబర్ పుసే దీపిక, కొయిరి కామేష్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ మంత్రి శత్రుచర్ల జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - కొత్తూరు : పాతపట్నం మాజి శాసన సభ్యులుమాజీ మంత్రి శత్రుచర్ల విజయరామరాజు పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో లోతుగెడ్డ తులసీ వర ప్రసాద్ రావు పాల్గొని శత్రుచర్ల విజయరామరాజు కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానం చేశారు. ఈ వేడుకల్లో ఆయనతో పాటు కోయిలాపు సంజీవరావు, చల్ల ధర్మారావు, దారపు రామకృష్ణ, లోతుగెడ్డ రాంబాబు, గండేమి వెంకట్రావు మొదలగు వారు ఉన్నారు.

కృష్ణాష్టమి ఊరేగింపుపై ప్రబోధ సేవా సమితి ప్రచారం

విశాలాంధ్ర - నరసన్నపేట : పట్టణంలో జగన్నాథపురం వీధుల్లో ఆదివారం త్రైత సిద్ధాంత ఆదికర్త శ్రీ ఆచార్య ప్రబోధనంద యోగీశ్వరుల వారి దివ్య ఆశీస్సులతో త్రైత సిద్ధాంత ఆధ్యాత్మిక గ్రంధముల ఇందూ ధర్మ ప్రచారం నిర్వహించారు. దీనిలో భాగంగా శ్రీ కృష్ణాష్టమి ఊరేగింపుపై ప్రబోధ సేవా సమితి ప్రచారం చేశారు. ఈ సంధర్భంగా త్రైత సిద్ధాంతం-ప్రబోధ సేవా సమితి, ఇందూ జ్ఞాన వేదిక, తలసముద్రం కమిటీ అధ్యక్షులు, శ్రీనివాస్ మాట్లాడుతూ దేవుడే అవతరించి ఒక మనిషిగా జన్మిస్తే, అయనను భగవంతుడు అని అంటాము. అలాంటి భగవంతుడే శ్రీకృష్ణుడు. ఆయనను మాత్రమే అందరూ దైవంగా గుర్తించాలి అని ఊరిలోని ఊరేగింపు కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. పూర్వం శ్రీ కృష్ణాష్టమి 11రోజులు పాటు చేసేవారని, చివరిగా చవితి రోజున ఊరేగింపు చేసి ముగించేవారని ప్రబోధ సేవా సమితి సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇందూ జ్ఞాన వేదిక సభ్యులు, సింహాచలం, తేజ, జ్యోతి, కృష్ణ, దిను, మౌనిక, గాయత్రి, తిరుమల, సాయి తదితరులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్ కుటుంబానికి మట్టి ఖర్చులు

విశాలాంధ్ర - ఆమదాలవలస : తిరుపతి జిల్లా వైవిపాలెం పోలీ సు స్టేషన్ లో పిసి 2962 గా పని చేస్తూ అనారోగ్య కారణాలతో శనివారం చనిపోయిన జి విద్యా సాగర్ భౌతిక కాయానికి ఆదివారం ఉదయం వారి స్వగ్రామమైన ఆమదాలవలస మండలంలోని అక్కివరం లోని స్వంత ఇంటివద్ద నివాళులు అర్పించారు. తిరుపతి పోలీసు అసోసియేషన్ అధ్యక్షు డు సోమశేఖర్ రెడ్డి అభ్యర్థన మేరకు అతని తల్లి గోరింట జనా ర్ధనమ్మ కి మట్టి ఖర్చుల(అంత్య క్రియలు) కోసం 25 వేల రూపా యలను స్థానిక నాయకుల సమ క్షంలో అందించారు. శ్రీకాకుళం జిల్లా పోలీసు అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్. కృష్ణం నాయు డు, కార్యవర్గ సభ్యులు భుజం గరావు, నర్సింహులు మరియు రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.రాధా కృష్ణలు చెక్కు అందించిన వారి లో ఉన్నారు. ఈ కార్యక్రమంలో అక్కివరం సర్పంచ్ ప్రతినిధి గురు గుబెల్లి నీలారావు, లక్షణ మాష్టా రు శ్రీకాకుళం టూ టౌన్ హెచ్సీ సత్యన్నారాయణ, దామోదర్ మరియు జితేందర్‌లు పాల్గొన్నారు.

విశాఖకు బదిలీ అయిన సీఐ ప్రసాదరావు

విశాలాంధ్ర - నరసన్నపేట : స్థానిక సర్కిల్ ఇన్‌స్పెక్టర్, బి.ప్రసాదరావు విశాఖపట్నంకు బదిలీ అయినారు. సుమారు రెండు సంవత్సరాల క్రితం వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వ హాయాంలో సిఐగా విధుల్లో చేరిన ప్రసాదరావు, గత అసెంబ్లీ ఎన్నికల్లో సక్రమంగా విధులు నిర్వర్తించారు. ప్రస్తుతం నరసన్నపేట సిఐగా, విశాఖపట్నంలో సిఐడి కార్యాలయంలో పనిచేస్తున్న జె.శ్రీనివాసరావును నియమిస్తూ పోలీసు ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఈనెల 5వ తేదీన శ్రీనివాసరావు సిఐగా బాధ్యతలు స్వీకరిస్తారని పోలీసులు తెలిపారు.

ప్రధాన రహదారిపై జంగిల్ క్లియరెన్స్ చేయండి

విశాలాంధ్ర - జలుమూరు : ప్రముఖ పుణ్యక్షేత్రం జలుమూరు మండలం శ్రీముఖలింగం వెళ్లే ప్రధాన రహదారిపై చల్లవానిపేట సమీపంలో భారీగా జంగిల్ పెరగడం వాహనదారులకు ఇబ్బంది కలుగుతుంది సాయంత్రం సమయంలో మంచు కురిసే వేళలో ప్రయాణం చేయుటకు భయమేస్తుందని పలువురు ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు రహదారుల భవనాలు శాఖ వారు పరిశీలించి తక్షణమే చర్యలు చేపట్టాలని పలువురు వాహనదారులు కోరారు ఏ క్షణంలోనైనా ఈ జంగిల్ నుండి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని అధికారులు పరిశీలించి దానిని క్లియర్ చేయాలని కోరారు.

నిరుపేదకు అండగా ఎస్‌జీఎఫ్

విశాలాంధ్ర-సోంపేట/కంచిలి: కంచిలి మండలం కర్తలి గ్రామానికి చెందిన ఓ నిరుపేద కుటుంబానికి చెందిన యువకుడు కేన్సర్ బారిన పడి చికిత్స భారమైన నేపథ్యంలో ఆ కుటుంబానికి ఎస్‌జీఎఫ్ స్వచ్ఛంద సంస్థ అండగా నిలిచింది. కర్తలి గ్రామం తాతయ్య, ధనలక్ష్మి దంపతుల కుమారుడు రుషికేశవ్ చిన్న వయస్సులోనే కేన్సర్ బారిన పడ్డాడు. నిరుపేద కుటుంబం కావడంతో వైద్య ఖర్చులు భరించలేని పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్న ఆ కుటుంబం గూర్చి తెలుసుకున్న ఎస్‌జిఎఫ్ సంస్థ బాధిత బాలుడి చికిత్స కోసం ఎస్‌జిఎఫ్ మహిళా విభాగం సభ్యురాలు ఢిల్లేశ్వరి వారి స్నేహితుల బృందం లక్షా నాలుగు వేల 500 రూపాయలతో పాటు ఎస్‌జిఎఫ్ సంస్థ మరో 10వేల 500 రూపాయలు కలిపి మొత్తం లక్షా 15వేల రూపాయలను ఆదివారం అందజేశారు. రుషికేష్ త్వరగా కోలుకోవాలని ఎస్‌జిఎఫ్ బృందం కోరుకుంది.

రోగులకు పండ్లు, పాలు పంపిణీ

విశాలాంధ్ర - సోంపేట : స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకుని సోంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో ఆదివారం సోంపేటకు చెందిన స్నేహహస్తం స్వచ్ఛంద సంస్థ 50 మంది రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు.ప్రతిఏటా ఇదే విధంగా సహాయ కార్యక్రమాలు చేపడుతుంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో సంస్థ గౌరవ అధ్యక్షుడు కొంచాడ జగదీష్, అధ్యక్షులు రమేష్‌పాణిగ్రాహి, పైడిశెట్టి మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్ధికంగా ఎదగాలి

ఎమ్మెల్యే, రమణమూర్తి సతీమణి, బగ్గు సుగుణమ్మ

విశాలాంధ్ర - నరసన్నపేట : నేటి సమాజంలో మహిళలు ఆర్థికంగా ఎదగాలని ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తి సతీమణి, సుగుణమ్మ అన్నారు. ఆదివారం పట్టణంలో మారుతీనగర్-1వ వీధిలో వున్న భగవాన్ శ్రీ సత్యసాయి మందిరంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో టైలరింగ్‌లో శిక్షణ పొందిన మహిళలకు ఆమె ధృవీకరణ పత్రాలను అందచేశారు. ఈ సంధర్భంగా సుగుణమ్మ మాట్లాడుతూ గతంలో మహిళలకు స్వంత పట్టణాల్లో శిక్షణ ఇచ్చే సంస్థలు ముందుకు వచ్చేవి కాదని, ప్రస్తుత పోటీ ప్రపంచంలో మహిళలకు అన్ని రంగాల్లో శిక్షణ ఇచ్చేందుకు పలు సంస్థలు అందుబాటులో వున్నాయని, వాటిని సద్వినియోగం చేసుకొని, మహిళలు తాము కోరుకున్న రంగంలో రాణించి, కుటుంబా పోషణలో తాము భాగస్వాములు కావాలని, అలాగే శ్రీ సత్యసాయి సేవా సమితి టైలరింగ్‌లో మహిళలకు శిక్షణ ఇవ్వటం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా శ్రీ సత్యసాయి సంస్థల అధ్యక్షులు, సూర రామచంద్రరావు, జిల్లా స్కిల్ డెవలప్‌మెంట్ ఇంఛార్జ్, నరసింహమూర్తి, వూణ్ణ నారాయణమూర్తి, జిల్లా మహిళ సేవాదళ్ కో-ఆర్డినేటర్, ఎం.అమ్మాయమ్మ, నరసన్నపేట జోనల్ కన్వీనర్, ఎం.ఎల్.నాయుడు, జామి వెంకటరావు, ఆర్.అప్పలస్వామి, డి.కళ్యాణి, ఆర్.నిర్మల, పాటోజు నాగేశ్వరరావు, జామి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కష్టపడే కార్యకర్తలకు గుర్తింపు

బిర్లంగి ఉమామహేశ్వరరావు

విశాలాంధ్ర - పలాస : బారతీయ జనతా పార్టీలో కష్టపడి పని చేసే కార్యకర్తలకు గుర్తింపు ఉంటుందని జిల్లా బీజేపీ అధ్యక్షులు బిర్లంగి ఉమామహేశ్వరరావు అన్నారు. ఆదివారం పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ ఆధ్యక్షుడు వైశ్యరాజు మోహన్ రాజు అధ్యక్షతన గణపతి రెసిడెన్సీ కళ్యాణ మండపంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కార్యకర్త లాబాపేక్షకు పోకుండా కేంద్ర రాష్ట్ర పార్టీలు ఇచ్చే పార్టీ కార్యక్రమాలు తూచా తప్పకుండా చేపట్టాలని సూచించారు, బారతీయ జనతాపార్టీ అంటే క్రమశిక్షణతో కూడిన ఎదుగుదల చెందుతున్న పార్టీ అని ఈ పార్టీలో తారతమ్యలకు చోటుండదన్నారు. ప్రదాన మంత్రి నుండి క్రింది స్థాయి కార్యకర్తల వరకు క్రమ శిక్షణతో పార్టీకి కట్టుబడి ఉండాలని హితవు పలికారు, బారతీయ జనతాపార్టీ లో ఉండి పార్టీకి వ్యతిరేక కార్యకలాపాలు చేపడితే అలాంటి వారిపై క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇటీవల పార్లమెంట్ లో ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో మన రాష్ట్రానికి పెద్ద పీట వేశారని అన్నివిధాలా మోడీ ప్రభుత్వం ఆదుకొంటుందన్నారు.పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కేంద్ర ప్రభుత్వం పూర్తిగా బాద్యాత వహిస్తుందని, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కోసం కూడా అన్ని విధాలా చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రదాన కార్యదర్శి పాలవలస వైకుంఠ రావు, సీనియర్ నాయకులు పైల రాజ రత్నం నాయుడు, నియోజకవర్గం కో కన్వీనర్ చిరంజీవి,జిల్లా ఉపాధ్యక్షుడు కొర్రాయి బాలకృష్ణ,టౌన్ ప్రదాన కార్యదర్శి లు హనుమంతు రామారావు,గౌంటి అప్పారావు,కె పి రామన్న, కర్రి ప్రసాద రావు, పి వి శ్రీనివాస రావు, లక్కోజు ధర్మా రావు,పి తారకేశ్వర రావు,కిక్కర ప్రకాశ రావు, బూర్జ పేట హరికృష్ణ,కంచరాన పోలినాయుడు తదితరులు పాల్గొన్నారు.

సాగునీటి వనరులు అభివృద్ధి చేయాలి

పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష దృష్టి సారించాలి

డబారు సింగి రిజర్వాయర్

విశాలాంధ్ర-పలాస/మందస: అన్నదాతలైన రైతుల భూములకు పుష్కలంగా సాగునీరు వనరులు ఉన్నప్పటికీ అభివృద్ధి లేక ప్రతి ఏడాది సాగునీటికి అన్నదాతలు ఆక్రందన చెందుతున్నారు. పంట సాగుబడి పుష్కలంగా రావలసి ఉన్నప్పటికీ సాగునీటి వనరుల అభివృద్ధి లేక పంట చేతికందే పరిస్థితి అందనంత దూరంలో ఉండి పోతోంది. దీంతో ఏటా రైతులకు సాగునీరు సక్రమంగా అందక ఆందోళన చెందుతున్నారు. చిన్న నీటి వనరులను వినియోగించుకుంటే భారీగా ప్రయోజనాలు పొందవచ్చు. భూసేకరణ అటవీ పర్యావరణ అనుమతులతో సంబంధం లేకుండా తక్కువ వ్యయం, తక్కువ సమయంలో సులువుగా నిర్వహణ చేసుకోవడానికి వీలున్నవి చిన్న నీటి వనరులే. రాష్ట్రంలో మరల తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడడంతో నీటి వనరులు అభివృద్ధి అవుతాయని ఆయకట్టు రైతులు ఆశగా ఎదురు చూస్తున్నారు. ఎన్నికల ముందు పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని చిత్త శుద్ధితో వీటిపై దృష్టి సారించాలని మందస రైతులు కోరుతున్నారు.దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఇది పరిస్థితి: మహేంద్ర తనయ పర్వతాలను ఆనుకొని ఉన్న మందస మండలంలోని సాగునీటి వనరులను అభివృద్ధి చేస్తే వేలాది ఎకరాలు సస్యశ్యామలమవుతాయి. జలాశయాల గర్భాలు, ఇసుక మేటలు, పొదలతో నిండిపోవడంతో పాటు నిర్వహణ కరువై మరమ్మత్తులకు గురయ్యాయి. దీంతో నానాటికి జలాశయాల్లో నీటి నిలువ సామర్థ్యం తగ్గిపోయి రైతులకు సాగునీటి కష్టాలు తప్పడం లేదు. కళింగ దళ్ ప్రాజెక్టు : ఇది ఒడిస్సా సరిహద్దుకు సమీపంలోని 'కురుదాలు' గిరిజన గ్రామం వద్ద కళింగ దళ్ రిజర్వాయర్ ఉంది.కుడి ఎడమ కాలువల పరిధిలో సుమారు 2000 ఎకరాలకు సాగునీరు అందించాల్సి ఉంది. కానీ ప్రధాన కాలువలు, పిల్ల కాలువలకు మరమ్మత్తులు లేకపోవడంతో ఆయకట్టు భూములకు సాగునీరు సక్రమంగా అందడం లేదు. ఇక్కడ ప్రధాన స్లూయిస్ లు 25 ఏళ్ల నుంచి మరమ్మత్తులకు నోచుకోవటం లేదు. దీనిలో ఏడాది పొడుగునా నీరు ఉంటుంది. ఈ రిజర్వాయర్ ను అభివృద్ధి చేస్తే మరింత నీటి సామర్థ్యాన్ని పెంచుకునే వీలుంటుంది. జలాశయం గర్భంలో ఇసుక మేటలు, పొదలు విపరీతంగా పెరిగిపోయి గట్లు పాడైపోయి శిథిలావస్థకు చేరుకున్నాయి. అభివృద్ధి చేస్తామన్న గత పాలకుల హామీలు గాలిలో కలిసిపోయాయి. డబారు సింగి జలాశయం : 25 ఏళ్ల కిందట 'గోపాలసాయి' గిరిజన గ్రామం వద్ద నిర్మించిన డబారు సింగి జలాశయం దయనీయ స్థితిలో ఉంది. గిరిజన భూములను సాగులోకి తీసుకురావాలని లక్ష్యంగా నిర్మించిన రిజర్వాయర్ సగం పనులు జరిగాక నమూనా మార్చారు. కాలువ నిర్మాణాన్ని మధ్యలో ఆపేయడంతో దానికి ఖర్చు చేసిన 20 లక్షల రూపాయలు వృధా అయ్యాయి. అప్పట్లో ఈ ప్రాజెక్టుకు రెండు స్లూయిస్ లు నిర్మించి రెండు కాలువలు నిర్మించాలి. కానీ కేవలం ఎడమ కాలువతో పాటు మరో స్లూయిస్ ఇంతవరకు నిర్మించలేదు. దీంతో రిజర్వాయర్ కింద బాగాన ఉన్న బోగాబంద, కొంకడాపుట్టి పంచాయితీలకు చెందిన 15 గిరిజన గ్రామాల రైతుల భూములకు సాగునీరు అందడం లేదు. కుడి కాలువ నిర్మించాలని గిరిజన రైతుల గోడు కంఠశోషగా మిగిలిపోయింది. రిజర్వాయర్ నీరు గిరిజనేతర రైతుల భూములకు మాత్రమే అందుతుంది. గోపాల సాగరం: ఇది మందస గ్రామంకు ఆనుకొని ఉన్న అతిపెద్ద సాగరం. గోపాలసాగరం చెరువు గర్భం విస్తీర్ణం 150 ఎకరాలు. ఈ చెరువు నీరు మందస, జిల్లుండ, ఉమాగిరి, పితాతొలి, భైరిసారంగపురం, సిద్ధిగాం,సొండిపూడి, కొత్తపల్లి గ్రామాలకు చెందిన సుమారు 1000 ఎకరాలకు నీరు సరఫరా అవుతుంది.గోపాలసాగరం ను మినీ రిజర్వాయర్ గా నిర్మించాలని 38 ఏళ్ల నుంచి రైతులు కోరుతున్నారు. కానీ రైతుల చిరకాల వాంఛ నేటికీ నెరవేరలేదు. చెరువు కాలువలకు మరమ్మత్తుల లేక రైతుల భూములకు సాగునీరు అందటం లేదు. దీనిని అభివృద్ధి చేస్తే మందసతో పాటు పరిసర పంచాయితీల ఆయకట్టు భూములకు నీరందించే అవకాశం ఉంటుంది. ఈ సాగరంలో ఇసుక మేటలు, ముళ్ళ పొదలతో నిండి నీటి నిలువ సామర్థ్యం తగ్గిపోయింది. దీనిపై అధికారులు శీతకన్ను వేయడంతో రైతులు నిరాశ చెందుతున్నారు.



చంటిబంద నిర్మించాల్సిన ప్రదేశం ఇదే

దామోదర సాగరం రిజర్వాయర్: నర్సింగపల్లి పంచాయితీలోని 'దేవపురం'వద్ద దామోదర సాగరం రిజర్వాయర్ ను సుమారు 6 కోట్ల రూపాయల వ్యయంతో 2003లో నిర్మించారు. రిజర్వాయర్ కు ఇంతవరకు కుడి ఎడమ కాలువలు నిర్మించలేదు. దీంతో లక్ష్యం నెరవేరలేదు. 1200 ఎకరాలకు సాగునీరు అందాల్సి ఉండగా రైతులకు పూర్తిగా సాగునీరు అందటం లేదు.దీని వలన పిడి మందస, మధ్య, వాసుదేవ పురం, ఛత్రపురం, రాజపురం, నర్సింగపురం,కుంటి కోట గ్రామాల పరిధిలో ఉన్న సాగు భూములు బీడు భూములుగా మారిపోతున్నాయి. బిడిమి జంతి బంధ: మందస, వజ్రపుకొత్తూరు మండలాల సరిహద్దు ఉద్దాన ప్రాంతం బాహడపల్లి సమీపంలో బిడిమి జంతి బంధ ఉంది.ఇక్కడ రిజర్వాయర్ నిర్మాణానికి 30 ఏళ్ల ప్రతిపాదనలతోనే కాలం గడుస్తోంది. ఇక్కడ రిజర్వాయర్ నిర్మాణానికి ఎన్నోసార్లు నిధులు మంజూరు అయినా టెండర్ దశకు చేరుకునే సరికి టెండర్ వేసేందుకు ఎవరు ముందుకు రావడం లేదు.దీంతో రిజర్వాయర్ కోసం ఉద్దానం రైతులు, ప్రజలు ఎన్నో ఆశలు పడినప్పటికీ వారి ఆశలు ఆవిరవుతున్నాయి. దీనిని రిజర్వాయర్ గా మార్చి తే బాహడపల్లి, రాంపురం, భేతాళపురం, సువర్ణ పురం, నారాయణపురం, సరియాపల్లి తదితర పంచాయతీలలోని వేలాది ఎకరాల భూములు సాగు లోకి వస్తాయి. సంకుజోడు: మకర జ్వాల వద్ద ఉన్న సంకు జోడు చెరువు గర్భం విస్తీర్ణం 300 ఎకరాలు. ఈ చెరువును మినీ రిజర్వాయర్ గా నిర్మించాలని దశాబ్దాల తరబడి రైతులు కోరుతున్నారు. ఎక్కడ రిజర్వాయర్ నిర్మిస్తే మకర జ్వాల,కమలాపురం, కుంటి కోట,హరిపురం, బాలిగాం,భిన్నల మదనాపురం, వరదరాజపురం, గోవిందపురం, రాజపురం, అంబుగాం, తాళబద్ర గ్రామాల పరిధిలో సుమారు 1500 ఎకరాల భూములకు సాగు నీరు అందుతుంది. కానీ రైతాంగం ఆశలు నెరవేరక సాగునీరు అందక రైతులు అవస్థలు పడుతున్నారు. సునాముది: మండలంలో ప్రధాన సాగు నీటి వనరు సునామిది గెడ్డ. తూర్పు కనుమల్లో ఎత్తయిన శిఖరం మహేంద్ర గిరుల్లో ప్రారంభమైన గెడ్డ మందస,సోంపేట మండలాల మీదుగా సుమారు 25 కిలోమీటర్లు ప్రవహిస్తుంది. దశాబ్దాల క్రితం నిర్మించిన ఈ ఆనకట్ట శిధిలావస్థకు చేరి నీరు వృధా అవుతుంది. దీనికి ప్రధాన సాగునీటి కాలువలు 12, పిల్ల కాలువలు 60 వరకు ఉన్నాయి. సునాముది కాలువకు మహేంద్ర గిరుల నుంచి నీరు వస్తోంది. ఈ కాలువల ద్వారా సుమారు 12వేల ఎకరాల భూములకు సాగునీరు అందుతుంది. కానీ కాలువలు మరమ్మత్తులు లేక రైతుల భూములకు సాగునీరు సక్రమంగా అందటం లేదు. కాలువల్లో ఇసుక దిబ్బలు, పిచ్చి మొక్కలు పేరుకుపోవడం, కాలువలు ఆక్రమాలకు గురి కావడంతో రైతుల భూములకు సాగునీరు అందక నాన్న కష్టాలు పడుతున్నారు. కాలువలు మరమ్మత్తుల కోసం ఆయకట్టు రైతులు మూడు దశాబ్దాల నుంచి కోరుతున్నారు. కానీ రైతుల సమస్యల కోసం పట్టించుకోవటం లేదు. రైతుల సమస్యలపై నిర్లక్ష్యం: రైతాంగం సమస్యలు పరిష్కరించడంలోనూ, సాగునీటి వనరుల అభివృద్ధి చేయటంలో పాలకులు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని ఇప్పటికైనా రైతుల సమస్యలు పరిష్కరించి సాగునీటి వనరులను అభివృద్ధి చేయాలని ప్రజా ప్రతినిధులను, అధికారులను రైతులు కోరుతున్నారు.

సునాముది కాలువ దుస్థితి

ఇంటింటా ప్రచారంలో - హిందుత్వాన్ని కాపాడుదాం

విశాలాంధ్ర-పొందూరు: మండల కేంద్రం పొందూరులో ఆదివారం త్రైత సిద్ధాంత ఆదికర్తలు హిందుత్వాన్ని కాపాడుదాం హిందూ ధర్మ రక్షణను పెంపొందిద్దాం అనే ప్రచారాన్ని ఇంటింటా ముమ్మరంగా చేపట్టారు. పురవీధుల్లో గుంపు గుంపులుగా ఇందు ప్రచార కార్యకర్తలు ఇందుత్వాన్ని పై బోధించారు. ఇందూ ధర్మ ప్రదాత ఆచార్య ప్రబోధానంద యోగేశ్వర్లు రచించిన సంచలనాత్మక పుస్తకాలను పురవీధుల్లోభక్తులకు అమ్మకాన్ని నిర్వహించారు. ఈ

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

విశాలాంధ్ర-డెంకాడ: వ టుండలం లోని పెదతాడివాడ గ్రామంలో గల దంతులూరి వెంకట సింహాద్రి రాజు కళ్యాణమండపంలో 1998- 99 సంవత్సరం 10వ తరగతి పూర్వ విద్యార్థుల మరియు ఉపాధ్యాయుల ఆత్మీయ కలయిక సమావేశం ఆదివారం నిర్వహించారు ఈ కార్యక్రమం లో పూర్వ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు ఈ సందర్భంగా మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకొని పాత రోజులు గురించి ఒకరికొకరు పంచుకుని సంతోషంగా గడిపారు.

పారిశ్రామికంగా నెల్లిమర్ల నియోజకవర్గం అభివృద్ధి

విశాలాంధ్ర-డెంకాడ: రానున్న రోజుల్లో నెల్లిమర్ల నియోజక వర్గం పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలని కార్యక్రమంలో భాగంగా ఆదివారం జనసేన పార్టీ సీనియర్ నాయకులు లోకం ప్రసాద్ ఆధ్వర్యంలో విజయవాడలోని పలు చిన్న మరియు మధ్యతరగతి పరిశ్రమలను పరిశీలించారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట దాడిశెట్టి శ్రీనివాసరావు పల్లంట్ల జగదీష్ పాల్గొన్నారు.

అభ్యుదయ విద్యాసంస్థల అధినేత మర్రాపు కూర్మి నాయుడు (నాని) కి మాతృవియోగం

విశాలాంధ్ర-బొబ్బిలి: పట్టణం అభ్యుదయ విద్యాసంస్థల అధినేత మర్రపు కూర్మనాయుడు(నాని) తల్లి మర్రాపు మహాలక్ష్మి శనివారం రాత్రి అనారోగ్యంతో మృతిచెందారు. అంత్యక్రియ లు ఆదివారం కుటుంబ సభ్యులు నిర్వహించారు.

మగ్గూరు వీఆర్ఏ మృతి

విశాలాంధ్ర-వంగర: మండలంలో మగ్గూరు వీఆర్ఏ రేగిడి లక్షముందొర (58) మృతి చెందారు. ఆదివారం ఆయన హఠాన్మరణం చెందారు. గత కొంత కాలంగా ఉద్యోగం చేస్తూ అనారోగ్యానికి గురయ్యారు.ఈ కారణంగా ఈ దినం మరణించారు. ఆయనకు భార్యలక్ష్మి,ముగ్గురు కుమారున్నారు. ఆయన మృతికి ఆ గ్రామ సర్పంచ్ పోలిరెడ్డి రవేష్, గ్రామపెద్దలు సంతాపం వ్యక్తంచేశారు.

తోటి స్నేహితునికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-కవిటి: స్నేహితుల దినోత్సవం సందర్భంగా స్నేహి తులందరూ కలిసి తోటి స్నేహితుడి కి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ మేరకు ఆదివారం కొత్తూరు గ్రామంలో దీర్ఘ కాలిక అర్థోపెటిక్ సమస్యతో బాధపడుతున్న రామిసెట్టి డోంబురు కు తోటి మిత్రులు పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కవిటిలో గల ఉషోదయ యువజన సంఘం భవనం వద్ద డోంబురు కు తోటి మిత్రుల చేతుల మీదుగా ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాండవ చంద్రశేఖర్, బెందాళం రమేష్, ఆరంగి మదు, పొళ్ళాయి ఉమామహేశ్వర రావు, బాలక శ్రీను, బి.మల్లేశ్వరరావు, బావన రవి, వెంకటరావు, లోకనాథం, వెంకటరావు, పాపారావు, ఉషోదయ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా చౌడేశ్వరి దేవి పూజలు

విశాలాంధ్ర-పొందూరు: మండల కేంద్రం పొందూరు కాశీ విశ్వేశ్వర దేవాలయంలో ఆదివారం అమావాస్య పర్వదినముగా దేవాంగుల కుల దైవం చౌడేశ్వరి పూజలు భక్తిశ్రద్ధలతో ఉపవాసాలతో, పసుపు కుంకుమలతో, మహిళలు ఘనంగా నిర్వహించారు. వేకువజామున నుండి మహిళలు ఆలయ పూజలతో మార్మోగింది. ఆలయ అర్చకులు శ్రీనివాసాచార్యులు జగజ్జనని లోకవిక్షేత మాత అయినటువంటి చౌడేశ్వరీ దేవికి కుంకుమార్చనలతో వేద పండితుల మంత్రోక్షణలు మధ్య వేడుకగా పూజలు నిర్వహించారు.

కేంద్ర పథకాల్లో నిర్లక్ష్యం జరిగితే ఉపేక్షించేది లేదు

బిజెపి రాష్ట్ర ఆర్జెఐ కన్వీనర్ కిల్లి శ్రీరామ్మూర్తి

పథకాలు అందుతున్నాయా లేదా అని తెలుసుకుంటున్న శ్రీరామ్మూర్తి

విశాలాంధ్ర-పొందూరు: రైతు క్షేమమే బిజెపి ధ్యేయంగా రైతు పథకాలు ప్రతి ఒక్కరి చెంతకి అందాలన్న సంకల్పంతో పనిచేస్తున్న బిజెపి సర్కారు లక్ష్యమని రాష్ట్ర బిజెపి ఆర్జిఐ కో కన్వీనర్ కిల్లి శ్రీరామ్మూర్తి అన్నారు. మండల కింతలి గ్రామంలో కూరగాయ వర్తకులకు సబ్సిడీ ఎరువులపై రైతుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఎరువుల ధరలను అధిక ధరలకు అమ్ముడుపోతున్నాయన్న విషయంపై ఆయన మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం సబ్సిడీపై అందిస్తున్న ఎరువులను దళారులు కొనుగోలు చేసుకుని రైతులకు అధిక ధరలు అమ్మడం పట్ల ఆయన అధికారులు పై ధ్వజమెత్తారు.సచి వాలయ వ్యవస్థ ద్వారా ప్రతి రైతుకు సబ్సిడీపై కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఎరువులను అందేటట్టు చూడాలని ఆయన కోరారు. కేంద్రమందించే పథకాలు ప్రతి రైతు వినియోగించుకోవాలని కోరారు. రైతు క్షేమమే బిజెపి ధ్యేయంగా మోడీ సర్కారు పనిచేస్తుందని ఆయన అన్నారు. కేంద్ర పథకాలుకు దళారులు లేరని, అలాంటి వారు ఎవరైనా కనిపిస్తే వెంటనే అధికారులు దృష్టిలో పెట్టాలని రైతులకు కోరారు. పథకాల పంపిణీలో అవకతవకలు జరిగితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాము, సత్యం, పాపారావు తదితరులు పాల్గొన్నారు.

విషయం తెలుసుకొని విమర్శించు...!

- అధికారులు వైసీపీ మత్తు వీడలేదు
- టిడిపి నాయకులు మొదలవలస

విశాలాంధ్ర-ఆమదాలవలస: వైసీపీ నాయకులు స్థాయికి మించి విమర్శలు చేయడం తగదని విమర్శలు చేసే ముందు విషయం తెలుసుకొని విమర్శించాలని టిడిపి జిల్లా కార్యాలయ కన్వీ నర్ మొదలవలస రమేష్ అన్నా రు. ఆదివారం టిడిపి కార్యాలయంలో విలేకరులతో మాట్లాడు తూ ఇటీవల చింతాడ రవికు మార్ చంద్రబాబు ఆధ్వర్యంలో ఇసుకను తరలిస్తున్నట్లు ఆరో పణలు చేశారని అక్కడ తిరిగే లారీలు వాటి పరిస్థితులు తెలు సుకొని మాట్లాడాలని హేతువు పలికారు. బూర్జ మండలం ఖ ఖండియాం వావం మధ్యలో జీవో నెంబర్ 43 ద్వారా నదిలో పేరుకు పోయిన సిల్ట్ తొలగించేందుకు 60 లక్షల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేసిందని షిల్ట్ ను తర లించే జేపీ ఎంటర్ప్రైజెస్ లారీల ను చూసి భ్రమించి టిడిపి నాయ కులపై విమర్శలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. రాజకీయాల్లో సద్విమర్శలు ఉండలే గాని ప్రజ లు చేదరించుకునేలా వైసీపీ నాయకులు వ్యవహరిస్తున్నారని ఈ విధానాన్ని మానుకోవాలని హితోపలికారు. విమర్శలు చేసే ముందు విషయాలు పూర్తిగా తెలుసుకోవాలన్నారు. వైసీపీ ప్రభుత్వం చేసే అరాచకాలకు ప్రజలు విసిగి చెందిన ఓటమి ప్రభుత్వానికి అధికారం ఇచ్చారని దానికి నాయకుడు మా చంద్రబా బు అని అటువంటి వ్యక్తిని విమ ర్శించే స్థాయి చింతాడ కు లేదని స్పష్టం చేశారు. గత ఐదేళ్లలో జైకా నిధులను దుర్వినియోగం చేసి ఆముదాలవలస బూర్జ ఎ చ్చెర్ల మండలాలకు సుక్క సాగు నీరు అందించలేదని అటువంటి దుస్థితి కల్పించిన వైసీపీకి విమ ర్శించే హక్కు లేదని ధ్వజమెత్తా రు. వైసీపీ ప్రభుత్వంలో ఒప్పందం కుదుర్చుకున్న జెకె ఎంటర్ప్రైజెస్ వాహనాల ద్వారా ఇరిగేషన్ అధి కారులు సిల్ట తరలిస్తుంటే ఇసుక దోసె వేస్తున్నారని ఆరోపించడం తగదని అన్నారు. నారాయణ పురం వాటర్ రిసోర్స్ విధానం పై వైసీపీ ఏర్పాటు చేసిన కాంట్రా క్టర్కు 2026 వరకు ఒప్పందం ఉందని గుర్తు చేశారు. ఆ ప్రభు త్వం ఏర్పాటు చేసిన కాంట్రాక్టర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఉన్నందున సిల్క్ తొలగిస్తున్నారని గుర్తు చేశారు. ఇసుక ఉచిత విధానం దాని విధి విధానాలు త్వరలోనే ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. ఇప్పటికే వైసీపీ కనుమరుగైందని దానికి జీవం పోసేందుకు చౌకబా రు విమర్శలు చేస్తున్నారని తోసి పుచ్చారు. బోర గోవిందరావు, తమ్మినేని చంద్రశేఖర్, అప్పల నాయుడు, ఢిల్లేశ్వర రావు, రాజు, భాస్కర్ రావు,గౌరీపతి రావు, వెంకటేశ్వరరావు తదితరులు సమావేశంలో ఉన్నారు.

శునకాల లెక్క తేలేనా...!

స్వైర విహారాన్ని నిలువరించరా?

విశాలాంధ్ర-ఆమదాలవలస: పట్టణంలో కుక్కల బెడద ఎక్కువగా ఉంది.నియంత్రించాల్సిన అధి కారులు నిద్రమత్తులో జోగుతు న్నారు. నిలువ రించేందు కు సుమారు మూడు లక్షల ఖర్చు చేసినప్పటికీ ఆ మొత్తాన్ని చెత్త బుట్టలోకి చేరాయి. రోజురోజుకీ కుక్కల స్వైర విహారం ఎక్కువగా ఉంది. ఒక్కో కుక్కకి ఆపరేషన్ చేసేందుకు 1800 రూపాయల ఖర్చు చేసి నిధులు దుర్వినియో గం చేశారన్న విమర్శలు ఉన్నా యి. వర్గాలు ఉన్న చోట కుక్కను బంధించి ఆపరేషన్కు 830 రూ పాయలు, దానికి ఇంజక్షన్ కోసం 105 రూపాయలు, రెండు రోజు లపాటు ఆహారాన్ని అందించేందుకు 110 రూపాయలు కలిపి 10 45 రూపాయలు చేశారు. కానీ ఆముదాలవలస లో మాత్రం ఒక్కొక్క పైన 1800 రూపాయలు ఖర్చు చేశారు. పాలకవర్గం లేక పోవడంతో అధికారుల ఇష్టా రీతి లో తీర్మానాలు చేసుకొని ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేశారన్న విమర్శలు ఉన్నాయి. ఎవరికి తెలియకుండానే పట్టణంలోని కొన్ని వార్డుల్లో మాత్రమే 198 కుక్కలను ఆపరేషన్కు తరలిం చామని అధికారులు చెప్పడం విశేషం. శ్రీకాకుళం కు చెందిన స్నేహ సంస్థతో పాత కమిషనర్ ఒప్పందం కుదుర్చుకొని కార్యక్ర మాన్ని మమ అనిపిం చారు. ఇటీవల ఎమ్మెల్యే రవికుమార్ సమీక్షలో విషయం బహిర్గతం కావడంతో దీనిపై మరల సమీక్ష నిర్వహిస్తానని స్పష్టం చేశారు. నేటికీ కుక్కల లెక్క తేలక పోవ టంతో ప్రజలు వాటి స్వైర విహారాన్ని తట్టుకోలేక దుమ్మెత్తి పోస్తు న్నారు. వాహనదారులను కూడా ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. అంతేకాకుండా చిన్నపిల్లలు బయ టికి రావాలంటే బెంబే లెత్తు తున్నారు. నిత్యం ఆసుపత్రిలో కుక్క కాటుకు గురై చేరిన ఉదంతాలు ఎన్నో ఉన్నాయి. అంతేకాకుండా కుక్క కరిసిందనే ఉద్దేశంతో రెండు కుటుంబాల మధ్య వివాదం పోలీ స్ స్టేషన్లో కేసులు పెట్టుకునే వర కు వచ్చింది. వాహనదారులకు, పాదచారులకు కుక్కల గుంపులు గుంపులుగా తిరిగి పరిగెత్తిస్తున్నా యి. వివిధ పనుల మీద తిరుగు తున్న వారికి వెంటాడి మరీ గా య పరుస్తున్నాయి. ఇటు అధి కారులు అటు ప్రజా ప్రతి నిధులు కుక్కల స్వైర విహా రాన్ని నివా రించేందుకు చర్యలు చేపట్టి ప్రజ లను భయ భ్రాంతుల నుంచి కాపాడవలసిన బాధ్యత వారిపై ఉంది. అలాగే గత అధికార గణం చేసిన నిర్వా హకాన్ని కూడా బయటపెట్టి ప్రజాధనాన్ని కాపాడ వలసి ఉంది.

రాష్ట్ర అభివృద్ధి ప్రదాత చంద్రన్న

నియోజకవర్గ ఎస్సీ సెల్ టీడీపీ అధ్యక్షులు మజ్జి

విశాలాంధ్ర-వంగర : రాష్ట్ర అభివృద్ధి ప్రదాత చంద్రన్న నని, ప్రజా సంక్షేమంమే టీడీపీ ఉమ్మడి ప్రభుత్వ ధ్యేయమని తెలుగుదేశం రాజాం నియోజక వర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు మజ్జి గణపతి అన్నారు.ఆదివారంనాడుసాయంకాలం ఆయన వంగరలో విలేఖర్లతో మాట్లాడారు. రాష్ట్ర ఉమ్మడి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాజాం నియోజక వర్గ టీడీపీ ఎంఎల్ ఏ కోండ్రు మురళీమోహన్ అభివృద్ధి ప్రధాతలుగా ఆయనవర్ణించారు. రాష్ట్రంలో ఉమ్మడి టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు నెలల్లోపే సూపర్ సిక్స్ పథకాలు అమలుకు చర్యలు చేపట్టారని ఆయన వివరించారు. ఈ కొద్దిరోజుల్లోనే ఐదు (5)సంతకాలు పెట్టి, వాటి అమలులోకి తెచ్చారాన్నారు. మెగా డీఎస్సీ, పెన్షన్ పెంపు, దివ్యాంగుల పెన్షన్ పెంపు, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, అన్నా క్యాంటీన్లు, స్కిల్స్ సెన్సెస్, ఉచిత ఇసుక లాంటివి ఇప్పటికే మొదలు పెట్టామన్నారు. ఎన్ని ఇబ్బందులున్నా ఈ రాష్ట్రం కోసం, కష్టపడి పని చేస్తున్నారని, అధికారం ఇచ్చిన ప్రజల రుణం తీర్చుకుంటున్నారని, గతబలోపేతం చేయడమే ఈ ప్రభుత్వ పథకం లక్ష్యంగా వర్ణించారు. దీపం పథకం కింద ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా పంపిణీ చేయనున్నామన్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చునన్నారు. రాష్ట్ర ప్రగతికి మాత్రమే కాకుండా మహిళల భద్రత, భవిష్యత్తుకు భరోసా కల్పించేందుకు కట్టుబడి ఉన్నారు మా సిఎం చంద్రబాబు నాయుడన్నారు. యువశక్తి ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు నెలకు రూ.3వేలు ఇస్తామని,ఈ మేరకు మా టీడీపీ ఇచ్చిన హామీని నెరవేరుస్తుందన్నారు. అదేవిధంగా 'అన్నదాత' కింద ప్రతి రైతుకు ఏటా రూ.20 వేలు ఆర్థిక సాయం చేసి చేయూత నిస్తామన్నారు. గత ప్రభుత్వంలో నాసిరకం మద్యం కేవలం డబ్బులకు మాత్రమే విక్రయించారని, దీంతో ప్రజల నిప్రాణాలతో అడుకున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆవేదన వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీల మేరకు అన్నిరంగాల్లో రాష్ట్రం అభివృద్ధి బాటలో పయనించేటట్లు చేస్తారన్నారు. రాజాం నియోజక వర్గాన్ని శాసన సభ్యులు కోండ్రు మురళీ మోహన్ అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తారని వివరించారు.తోటపల్లి ప్రధాన కాల్వ పూడిక పనులు చెపిస్తున్నారని ఆనందం వ్యక్తంచేశారు. ప్రభుత్వం లో రాష్ట్రం అన్ని రంగాల్లో వెనుకబడిపోయిందని ఆయన వైసీపీ ప్రభుత్వం పై విమర్శించారు. సూపర్ 6 పథకాలకు పెద్దపీట వేశారని, ముఖ్యమంత్రి జగన్మో హన్‌రెడ్డి 'నవరత్నాలు' పథకాలను నవ మోసాలు (తొమ్మిది మోసాలు) గా అభివర్ణించారు. పాఠశాలకు వెళ్లే ప్రతి విద్యార్థికి 'తల్లికి వందనం' పథకం ద్వారా ఏటా రూ.15,000 అందజేస్తామన్నారు. ఆ మొత్తాన్ని విద్యార్థి తల్లి బ్యాంకు ఖాతాలో జమ చేస్తారనిపేర్కొన్నారు. అదనంగా, 18-59 సంవత్సరాల వయస్సు గల ప్రతి మహిళ 'ఆడబిడ్డ నిధి' (మహిళా నిధి) ద్వారా నెలకు రూ. 1500 యలు వేసి అందుకుంటామన్నారు. మహిళలకు సాధికారత కల్పించడంతోపాటు వారిని ఆర్థికంగా బలోపేతం చేయడమేబలోపేతం చేయడమే ఈ ప్రభుత్వ పథకం లక్ష్యంగా వర్ణించారు. దీపం పథకం కింద ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా పంపిణీ చేయనున్నామన్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చునన్నారు. రాష్ట్ర ప్రగతికి మాత్రమే కాకుండా మహిళల భద్రత, భవిష్యత్తుకు భరోసా కల్పించేందుకు కట్టుబడి ఉన్నారు మా సి ఎం చంద్రబాబు నాయుడన్నారు. యువశక్తి ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు నెలకు రూ.3వేలు ఇస్తామని,ఈ మేరకు మా టీడీపీ ఇచ్చిన హామీని నెరవేరుస్తుందన్నారు. అదేవిధంగా 'అన్నదాత' కింద ప్రతి రైతుకు ఏటా రూ.20 వేలు ఆర్థిక సాయం చేసి చేయూత నిస్తామన్నారు. గత ప్రభుత్వం లో నాసిరకం మద్యం కేవలం డబ్బులకు మాత్రమే విక్రయించారని, దీంతో ప్రజలని ప్రాణాలతో అడుకున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆవేదన వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీల మేరకు అన్ని రంగాల్లో రాష్ట్రం అభివృద్ధి బాటలో పయనించేటట్లు చేస్తారన్నారు. రాజాం నియోజక వర్గాన్ని శాసన సభ్యులు కోండ్రు మురళీమోహన్ అన్నిరకాలుగా అభివృద్ధి చేస్తారని వివరించారు.తోటపల్లి ప్రధాన కాల్వ పూడిక పనులు చెపిస్తున్నారని ఆనందం వ్యక్తంచేశారు.

ఏడాకుల చెట్ల గాలి పీల్చితే ప్రమాదమా?

వీటిపై నిజనిజాలు తెలియాలని కోరుకుంటున్న ప్రజలు

విశాలాంధ్ర-తెర్లాం: మండల కేంద్రం లో తహశీల్దార్ హౌసింగ్ ఆఫిస్ కార్యాలయ ఆవరణలో ఏడాకుల తో పోల్చే చెట్లు గత 2014 టి డి పి ప్రభుత్వం లో ఈ చెట్లు ను గవర్నమెంట్ ఆఫీసు ఆవరణలో, అలాగే పాఠశాల ఆవరణలో అప్పటి ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈ చెట్లు నాటి పెంచడం జరిగిందని పలువురు నాయకులు అంటున్నారు. ఈ చెట్లను ఏడాకుల చెట్లు అంటున్నారు కానీ ఈ చెట్లు గాలి పీల్చితే ఆస్మ ఉన్నవారికి ప్రమాదం అని, ప్రజలు ఈ చెట్ల నీడలో కూడా ఉండ కూడదు అని చాలా మంది నుంచి చాలా రకాలుగా కొంతమంది నరికేయాలని, కొంతమంది ఉంచాలని విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ చెట్లు కు ఏడాకులే కాదు కొన్ని జంటలకు ఎనిమిది ఆకులు, తొమ్మిదాకులు, అలాగే కొమ్మ కొమ్మ కు ఎక్కువుగా తక్కువుగా ఆకులు కనిపిస్తున్నాయి. అలాంటప్పుడు ఇది ఏడాకులు అని ఎలా నిర్ధారించారో తెలియని పరిస్తితి. అయితే ఈ చెట్లు ప్రజలు తిరిగే చోట్లు ఉండకూడదు అని , ఈ చెట్లను పూర్తిగా నరికివేసి వాటి స్థానం లో వేరే మొక్కలు వేసి పెంచమని రాజకీయ నాయకులు నుంచి విమర్శలు వినిపిస్తున్నాయని పలువురు అంటున్నారు..

తెలుగునాడులో వైయస్సార్ ట్రేడ్ యూనియన్

యూనియన్ లో చేరిన వారితో ఎమ్మెల్యే:

విశాలాంధ్ర- ఆమదాల వలస: శ్రీకాకుళం జిల్లా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవి కుమార్ సమక్షంలో వైయస్సార్ విద్యుత్ ట్రేడ్ యూనియన్ నుండి సుమారు 20 మంది వి ద్యుత్ ఉద్యోగులు తెలుగు నాడు విద్యుత్ కార్మిక సంఘం లోకి శాస నసభ్యులు కండువా వేసి ఆహ్వా నించారు. చేరికల లో ఆముదాల వలస లైన్ ఇన్స్పెక్టర్ కాకర్ల శ్రీని వాసరావు లైన్ ఇన్స్పెక్టర్ నన పల రామారావు లైన్ మేన్ తామాడ అప్పన్న, గొద్దు గోపి, రెడ్డి వాసుదేవరావు తదితరులు తెలుగునాడు యూనియన్ లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న తెలుగు నాడు విద్యు త్ కార్మిక సంఘానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. శ్రీకాకుళం జిల్లాలో తెలుగు నాడు విద్యుత్ కార్మిక సంఘాన్ని మరింతగా బలోపేతం చేయాలని ఎందుకు ఎటువంటి సహకారాలు కావాలన్నా అందిస్తానని భరోసి ఇచ్చారు.ఈ కార్య క్రమంలో శ్రీకాకుళం రీజినల్ అధ్యక్షులు జి.వి రమణమూర్తి, కార్య దర్శి వైకుంఠరావు, తదితర జిల్లా కార్యవర్గ నాయకులు పాల్గొన్నారు.

గ్రామాల్లో విచ్చలవిడిగా మద్యం విక్రయాలు

పట్టించుకునే నాథులు కరువు

విశాలాంధ్ర-నందిగాం: ప్రభుత్వం నిర్దేశించిన నందిగాం మద్యం షాపు వద్ద వీధివిక్రయదారులకు ఒక్కొక్క సీసాకు 20 నుంచి 30 రూపాయల వరకు అదనంగా తీసుకుని మద్యం మూడు నాలుగు కేసులు అందిస్తున్నట్టు తెలిసింది. అధిక మొత్తంలో చెల్లించిన వారికి ఎన్ని కేసులు అయినా ప్రభుత్వ మద్యం షాపులో ఉన్న విక్రయదారులే అందించడం గమనార్హం. ఈ విషయాన్ని ఎక్సైజ్ అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు. షాపు వద్ద 20, 30 రూపాయలు అధనంగా చెల్లించి కొనుగోలు చేసిన బెల్ట్ షాప్ యజమాని గ్రామాల్లో 50 నుంచి 60 రూపాయలు అధికంగా విక్రయాలు చేస్తున్నారు. ఇందులో ఎక్సైజ్ అధికారులు కూడా ముడుపులందుకున్నట్టు విమర్శలు వినిపిస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో మద్యం అమ్మకాలు జోరుగా సాగుతున్నప్పటికీ అధికారులు ధృతరాష్ట్ర పాలన చేస్తున్నారని విమర్శలు వినిపించినప్పటికీ ప్రతి గ్రామంలోనూ 5, 6 బెల్ట్ షాపులు ఉండడంతో నిరంతరం మద్యం ఏరులై పారుతుంది. మద్యం నియంత్రణపై ప్రభుత్వం కోట్లు రూపాయలు వెచ్చించి మద్యపాన నిషేధం పైన గ్రామాలు, పట్టణాలకు దూరంగా ఉంచాలని నిబంధనలు ఉన్నప్పటికీ అటువంటి దాఖలాలు కనిపించడం లేదు. ఈ విషయమె ఎస్ఈబీ అధికారులకు ఎన్ని మార్లు మొరపెట్టుకున్న కనీసం చర్యలు చేపట్టే దాఖలాలు లేవు. అంటే ప్రభుత్వం మద్దతుతోనే మద్యం విక్రయాలు జోరందుకుంటున్నయని తెలుస్తుంది. మద్యం మత్తులో బాధితులు అనేక అక్రమాలకు గ్రామాల్లో పాల్పడుతున్నారని కుటుంబ సభ్యులు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. మద్యం కోసం తాళిబొట్లు తెగిన సందర్భాలు అనేకం. దీంతో గ్రామీణ ప్రాంతాల్లో మద్యం ఆదాయం బెల్ట్ షాపులకి చెందుతుంది. బెల్ట్ షాపులు నియంత్రణ చేస్తే కానీ మందుబాబులు మద్యానికి దూరంగా ఉండలేరని తెలుస్తుంది. ఎప్పటికైనా ప్రభుత్వ అధికారులు చర్యలు చేపట్టి గ్రామీణ ప్రాంతాల్లో మద్యం విక్రయాలు నిలిపివేసి బాధితుల ఆరోగ్యాన్ని కాపాడవలసిన బాధ్యత వారిపై ఉందని అంటున్నారు.